ఎలగందల్ టైమ్స్
సంపుటి: 02
సంచిక: 198
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శుక్రవారం 10 జనవరి 2025 | పేజీలు 6

## చంద్రకర్ హంతకులను ఉరితీయాలి



6

## స్థానిక సమరంలో సత్తా చాటుతాం

- కాంగ్రెస్ హవా కొనసాగిస్తాం
- పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం
- ప్రభుత్వ పథకాలతోనే గెలుపు మార్గం సుగమం
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

3





3

## సౌత్ ఇండియా యూనివర్సిటీ పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు

చెన్నైలో శుక్రవారం నుంచి జరిగే సౌత్ ఇండియా యూనివర్సిటీ చదరంగం పోటీలకు కరీంనగర్ లోని జీనియస్ చెస్ అకాడమీకి చెందిన క్రీడాకారులు ఎంపికైనట్టు చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి కనకయ్య, కోచ్ కంకటి అనూప్ కుమారులు తెలిపారు.

# పండుగ పూట బీరు ప్రియులకు.. షాక్

- కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాను నిలిపివేసిన యుబీఎల్
- బకాయిల నేపథ్యంలో నిర్ణయం
- ఎక్సైజ్ శాఖకు లేఖ..
- కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో నెలకు లక్షన్నర నుంచి రెండు లక్షల కేసుల వరకు విక్రయం
- సుమారు రూ.30 నుంచి 35 కోట్ల వ్యాపారం..
- పండుగలు, వేసవికాలం కాలం అధికంగా విక్రయాలు
- మద్యం వ్యాపారులకు తీవ్ర నష్టం
- ఎక్సైజ్ శాఖకు కోలుకోలేని దెబ్బ..



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

ఆ కంపెనీ బీర్లు ఫేవరేట్ బ్రాండ్.. వైన్స్ కు వెళ్లినా, బారుకు వెళ్లినా మద్యం ప్రియులు ఫస్ట్ ప్రియారిటీ వాటికే ఇస్తారు. వాటినే అర్డర్ ఇస్తారు.. వాటికంతా క్రేజ్ ఉంది. దేశంలోనే అత్యధికంగా అమ్ముడు పోయేది ఆ కంపెనీ బీర్లే.. అంతటి ప్రాముఖ్యత ఆ కంపెనీ బీర్లకు ఉంది. ఈ ప్రస్తావన ప్రస్తుతం ఎందుకంటే.. వాటిపైనే ప్రస్తుతం ఎక్కడ చూసినా చర్చే సాగుతున్నది. ఇంతకీ వాటి పేరు కింగ్ ఫిషర్ బీర్లు. వీటికి ఓ సమస్య వచ్చి పడింది.. సంక్రాంతి పండుగ ముందే బీరు ప్రియులకు పిడుగు లాంటి వార్త.. చేదు లాంటి వార్త.. అదేంటంటే.. ఇక నుంచి కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిచిపోనుంది. నమ్మలేకపోతున్నారా.. నిజమేనండీ ఇకపై కింగ్ ఫిషర్ బీర్లు తాగే వారు వేరే బ్రాండ్లకు మారాల్సిందే.. తెలంగాణలో కింగ్ ఫిషర్ బ్రాండ్ బీర్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్(యూబీఎల్) సంస్థ ప్రకటించింది. బకాయిలు చెల్లించకపోవడం, ధరలు పెంచకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ కు బుధవారం లేఖ రాయడం కలకలం రేపుతున్నది. తెలంగాణలో బీర్ల అమ్మకాలు నిలిపివేసిన విషయాన్ని యూబీఎల్ గ్రూప్ బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్.. సెబీకి తెలిపింది. తెలంగాణ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీజీబీసీఎల్) ధరలు పెంచడం లేదని, 2019-20. నుంచి పాత ధరనే కొనసాగిస్తోందని, రెండేళ్లకు సంబంధించిన బకాయిలు కూడా విడుదల చేయలేదని, నిర్వహణ భారం పెరిగినందున రాష్ట్రంలో అమ్మకాలు చేయలేమని వెల్లడించింది.




2

# పండుగ పూట బీరు ప్రియులకు షాక్

- కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాను నిలిపివేసిన యుబీఎల్
- బకాయిల నేపథ్యంలో నిర్ణయం
- ఎక్సైజ్ శాఖకు లేఖ..
- కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో నెలకు లక్షన్నర నుంచి రెండు లక్షల కేసుల వరకు విక్రయం
- సుమారు రూ.30 నుంచి 35 కోట్ల వ్యాపారం..
- పండుగలు, వేసవికాలం కాలం అధికంగా విక్రయాలు
- మద్యం వ్యాపారులకు తీవ్ర నష్టం
- ఎక్సైజ్ శాఖకు కోలుకోలేని దెబ్బ..




(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

ఆ కంపెనీ బీర్లు ఫేవరేట్ బ్రాండ్.. వైన్స్ కు వెళ్లినా, బారుకు వెళ్లినా మద్యం ప్రియులు ఫస్ట్ ప్రియారిటీ వాటికే ఇస్తారు. వాటినే అర్డర్ ఇస్తారు.. వాటికంతా క్రేజ్ ఉంది. దేశంలోనే అత్యధికంగా అమ్ముడు పోయేది ఆ కంపెనీ బీర్లే.. అంతటి ప్రాముఖ్యత ఆ కంపెనీ బీర్లకు ఉంది. ఈ ప్రస్తావన ప్రస్తుతం ఎందుకంటే.. వాటిపైనే ప్రస్తుతం ఎక్కడ చూసినా చర్చే సాగుతున్నది. ఇంతకీ వాటి పేరు కింగ్ ఫిషర్ బీర్లు. వీటికి ఓ సమస్య వచ్చి పడింది.. సంక్రాంతి పండుగ ముందే బీరు ప్రియులకు పిడుగు లాంటి వార్త.. చేదు లాంటి వార్త.. అదేంటంటే.. ఇక నుంచి కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిచిపోనుంది. నమ్మలేకపోతున్నారా.. నిజమేనండీ ఇకపై కింగ్ ఫిషర్ బీర్లు తాగే వారు వేరే బ్రాండ్లకు మారాల్సిందే.. తెలంగాణలో కింగ్ ఫిషర్ బ్రాండ్ బీర్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్(యూబీఎల్) సంస్థ ప్రకటించింది. బకాయిలు చెల్లించకపోవడం, ధరలు పెంచకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ కు బుధవారం లేఖ రాయడం కలకలం రేపుతున్నది. తెలంగాణలో బీర్ల అమ్మకాలు నిలిపివేసిన విషయాన్ని యుబీఎల్ గ్రూప్ బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్.. సెబీకి తెలిపింది. తెలంగాణ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీజీబీసీఎల్) ధరలు పెంచడం లేదని, 2019-20. నుంచి పాత ధరనే కొనసాగిస్తోందని, రెండేళ్లకు సంబంధిచిన బకాయిలు కూడా విడుదల చేయలేదని, నిర్వహణ భారం పెరిగినందున రాష్ట్రంలో అమ్మకాలు చేయలేమని వెల్లడించింది. కింగ్ ఫిషర్ ప్రీమియం లాగర్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రాతోపాటు హీనెకెన్ బీర్లను యూబీ సంస్థ సరఫరా చేస్తోంది. రాష్ట్రంలోని బీర్ల మార్కెట్లో ఈ సంస్థ వాటా 69 శాతంగా ఉంది. ప్రస్తుతం ఉన్న ధరను 33.1 శాతం పెంచాలని యూబీఎల్ గ్రూప్ ప్రభుత్వాన్ని కోరింది.

## బీర్ల సరఫరా నిలిపివేయడానికి కారణాలు ఇవే..

యూబీఎల్ సంస్థకు ఎక్సైజ్ శాఖ రూ.658.95 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీంతో తెలంగాణలో కింగ్ ఫిషర్ బీర్లను విక్రయించలేమని తెల్చి చెప్పింది. రాష్ట్రంలో 2023-24లో 547.95 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరగ్గా అందులో యూబీ గ్రూప్ బీరు 38273 లక్షల కేసులు, 2024-25లో ఇప్పటి వరకు 41823 లక్షల కేసుల బీర్లు అమ్ముడుపోగా.. యూబీ వాటా 275.22 లక్షల కేసులు, రాష్ట్రంలో బీర్లు, ఇతర మద్యం బ్రాండ్లకు సంబంధించిన మొత్తం బకాయిలు రూ.3600 కోట్లు వరకు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో యూబీ గ్రూప్ బీర్లకు టీజీబీసీఎల్ చెల్లించే ధరలు ఇలా ఉన్నాయి. కింగ్ ఫిషర్ ప్రీమియం లాగర్ బీరు కేసుకు బేసిక్ ధర రూ.289గా ఉంది. కేసులో 12 సీసాలు ఉంటాయి. కింగ్ ఫిషర్ స్టాంగ్ రూ.314గా ఉంది. కింగ్ ఫిషర్ అల్ట్రా ధర రూ.408, హీనెకెన్ ధర రూ.490గా ఉంది. వీటికి పన్నులు కలిపి ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో విక్రయాలు చేస్తుంది. అయితే ఈ ధరలను 2019-20 నుంచి పెంచడం లేదని, దీని వల్ల సంస్థ నష్టాల్లో ఉందనేది యూబీ గ్రూప్ వాదన. పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ధరలు ఇవ్వాలని గ్రూప్ పట్టుబడు తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ధరల పెంపుపై ప్రభుత్వం స్పందించలేదన్న కారణంతో రాష్ట్రంలో అమ్మకాలు నిలిపివేస్తూ యూబీ గ్రూప్ నిర్ణయం తీసుకుంది. దీంతో మద్యం వ్యాపారులతో పాటు ఎక్సైజ్ శాఖకు తీవ్ర నష్టం కలుగనుంది.

## ఉమ్మడి జిల్లాలో 30 నుంచి 35 కోట్ల వ్యాపారం..

కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఇతర మద్యం బ్రాండ్ల కంటే 60 నుంచి 65 శాతం వరకు కింగ్ ఫిషర్ బీర్లే అత్యధికంగా అమ్ముడుపోతున్నాయి. ఎక్సైజ్ శాఖకు ఈ బీర్లే ఎక్కువగా ఆదాయాన్ని సమకూరుస్తున్నాయి. వైన్సులు, బార్లలో ఎక్కువగా ఈ కంపెనీకి చెందిన బీర్లకే మందుబాబులు ప్రాధాన్యమిస్తున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో నెలకు దాదాపు 1,80,000 నుంచి 2 లక్షల వరకు కింగ్ ఫిషర్ బీర్ కేసులు విక్రయిస్తున్నారు. పండుగల వేల మరింత ఎక్కువగా అమ్మకాలు సాగుతాయి. దీంతోపాటు వేసవికాలంలో మందుబాబులు కింగ్ ఫిషర్ బీర్లను ఎక్కువగా ఇష్టపడతారు. ఎండాకాలంలో సైతం అత్యధికంగా అమ్ముడు పోతాయి. దాదాపు ఒక నెలలో 30 కోట్ల నుంచి 35 కోట్ల వరకు బీర్ల అమ్మకాలు సాగుతాయి. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ఎక్కువగా అమ్మకాలు సాగడం వల్ల కొంత బిజినెస్ పెరుగుతుంది. ఇకనుంచి యుబిఎల్ సంస్థ కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాను నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో బీరు ప్రియుల్లో ఆందోళనల నెలకొంది. సంక్రాంతి పండుగ సందర్భంగా తమకు షాక్ తగిలిందని వాపోతున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో దాదాపు 80 శాతం వరకు కరీంనగర్ మద్యం డిపో నుంచే మద్యం సరఫరా అవుతుంది. పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల తదితర ప్రాంతాలకు ఇక్కడి నుంచి మద్యాన్ని తరలిస్తున్నారు.

## ఎక్సైజ్ శాఖకు తీవ్ర నష్టం..

కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాను యుబీఎల్ సంస్థ నిలిపివేయడంతో మద్యం వ్యాపారులతో పాటు ఎక్సైజ్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లనుంది. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో దాదాపు 35 కోట్ల వరకు ఈ బీర్లు అమ్మకాల ద్వారా ఆదాయం వస్తుండేది. ఎక్సైజ్ శాఖకు అత్యధికంగా కింగ్ ఫిషర్ బీర్లనుంచే రాబడి వచ్చేది. ఇకనుంచి యూబీఐ సంస్థ కింగ్ ఫిషర్ బీర్ల విక్రయించబోమని స్పష్టం చేయడంతో ఎక్సైజ్ శాఖకు పెద్ద దెబ్బ తగిలింది. సంక్రాంతి సందర్భంగా ఎక్కువగా ఆదాయం వచ్చే అవకాశం ఉండగా, ఈ నేపథ్యంలో పండుగకు ముందే ఆ సంస్థ ఈ నిర్ణయం తీసుకోవడం ఎక్సైజ్ శాఖకు పెద్ద దెబ్బ తగిలింది. మరోవైపు బీరు ప్రియులు సైతం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పండగకు ముందే తాము చేదైన వార్త వినాల్సి వచ్చిందని వాపోతున్నారు. దీనిపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాత్రం యు బి ఎల్ సంస్థ ఒత్తిళ్లకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో తలొక్కేది లేదని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ బీర్ల ధరల పెంపుపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఆ కమిటీ నివేదిక ఇవ్వకముందే టీజీబీసీఎల్ పై ఒత్తిడి తీసుకువడం సరికాదన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



# హై స్కూల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన




కరీంనగర్, ఎలగందుల టైమ్స్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గౌరవెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలి అందుకోవాలన్నారు.

చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు అని సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి అని అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు అని నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అలాగే కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు.

విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# స్థానిక సమరంలో సత్తా చాటుతాం



కరీంనగర్, ఎలగందుల టైమ్స్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్థానిక సమరంలో కాంగ్రెస్ విజయం ఖాయమని,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు విజయవంతమయ్యాయని, పార్టీశ్రేణులంతా సమావేశాలకు ఉత్సాహంగా తరలి వచ్చారని, వారిలో సమరోత్సాహం కనిపించిందన్నారు.ర

ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య గల తేడాలను ప్రజలకు విడమరచి చెప్పాలని,అలాగే స్థానిక సమరానికి సమాయత్తం కావాలని,ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాలని పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తామని, పంచాయతీలపై పార్టీ పతాకాలు ఎగురవేస్తామని కార్యకర్తలు ధీమాగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

# ఉద్యోగ, నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా..




కరీంనగర్, ఎలగందుల టైమ్స్: కామారెడ్డి :ఉద్యోగ నిరుద్యోగపట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డివెల్లడించారు.. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం పాల్గొని.. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిభారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 300 మంది పట్టభద్రులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశాను. ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాను. వారి బాధలు విన్నాను. వారి సమస్యలు అర్థం చేసుకున్నాను. వారికి అండగా నిలిచాను. వారి సమస్యల పరిష్కారం కోసం ఒక విద్యా సంస్థల యజమానిగా కృషి చేశానని వెల్లడించారు.. తాను గత 4నెలల నుండి %మీజ% సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగిందని . ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగిందని అన్నారు...ఈ సందర్భంగా అనేక సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు... విద్యావంతుడైన తనను ఆశీర్వదించాలని %మీజ% గా పోటీచేయడానికి మీ ముందుకు వస్తున్నానని ఎందుకంటే గత 34 సం.ఎల నుండి మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరుతున్నాను.

వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టుస్పష్టం చేశారు .. చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించడం జరిగిందని వెల్లడించారు..

## సిద్దిపేట మాదిగల ర్యాలీలో హుస్నాబాద్ నాయకులు

కరీంనగర్, ఎలగందుల టైమ్స్:సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కళా నాయకుల భారీ ర్యాలీలో హుస్నాబాద్ కు చెందిన పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా దప్పుల కవాతు కార్యక్రమ రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు విలువరించిన తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు జరిపి మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యాయం జరిపించాలని చేశారు. అందుకే తాము మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో “లక్ష దప్పులు, వెయ్యి గొంతులు అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తలపెట్టినామని అన్నారు.

## హ్యాండ్ బాల్ పోటీలకు టెక్నికల్ అఫీషియల్సుగా జిల్లా వాసులు...



కరీంనగర్, ఎలగందుల టైమ్స్:మహబూబ్ నగర్ జిల్లాలో రేపటి నుండి 10 నుండి 14 తేది వరకు జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు టెక్నికల్ అఫీషియల్సుగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గారు ఉత్తర్వులను జారీ చేశారు... విరి ఎంపిక పట్ల జిల్లా %బా+ఖీ% కార్యదర్శి బి వేణుగోపాల్, %ఙూా% శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, మహమ్మద్ యునిస్ పాషా, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్ రెడ్డి, సీనియర్ పీడీలు సంపత్ రావు, కే కృష్ణ, బాబు శ్రీనివాస్, గిన్ని లక్ష్మణ్, తదితరులు అభినందించారు..

## సౌత్ ఇండియా పోటీలకు జీనియస్ అకాడమీ క్రీడాకారులు




కరీంనగర్, ఎలగందుల టైమ్స్: చెన్నైలో శు క్రవారం నుంచి జరిగే సౌత్ ఇండియా యూనివర్సిటీ చదరంగం పోటీలకు కరీంనగర్ లోని జీనియస్ చెస్ అకాడమీకి చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి కనకయ్య, కోచ్ కంకటి అనూప్ కుమారులు తెలిపారు. ఇటీవల జరిగిన శాతవాహన యూనివర్సిటీ స్థాయి పోటీల్లో రాణించిన శ్రీనిజ, స్వాతి, నితిన్, అరుణ్, జేఎన్టీయూ నుండి వరుణ్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం అకాడమీలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను వారు అభినందించారు సౌత్ ఇండియా పోటీల్లో రాణించి పతకాలు సాధించాలని సూచించారు. క్రీడాకారుల ఎంపిక పట్ల కోచ్ లు స్రుజన్, అనూష్, అభిరామ్, రేవిక్ , తల్లిదండ్రులు, తదితరులు అభినందించారు.

## పేదల ఆకలి తీర్చుటకు నిరంతర ప్రయత్నం చేస్తాం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః కరీంనగర్ మంచిర్యాల చౌరస్తా లో కరీంనగర్ లో ఉన్న హస్పిటల్ బాధితులకు,అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కుమార్ మాట్లాడుతూ ఫంక్షన్ ల్లో ఆహారం మిగిలిన పుట్టిన రోజు పెళ్లి రోజులు పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఇలానే అన్న దానం చేయాలి గాలిపెల్లి కుమార్ ఆకలి తో అలమటిస్తున్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటాడు. అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనది. ఏది లోపించినా బ్రతకగలం. కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం. దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెప్తారు. మనిషి ఆశకు అంతులేదు. అదుపు అంతకన్నా ఉండదు ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్నవారిని మనం సంతృప్తిపరచలేకపోవచ్చు కాని అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్నవారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చును. అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి చేసేవారు కూడా ఉన్నారు. ఆకలి అని అన్నవారికి అన్నదానం చేయలేకయినా అన్నం పెట్టే ఇంటినైనా చూపించమని పెద్దలు చెప్తారు అలాగే ఫంక్షన్స్ లో అన్నము మిగిలుతే కుమార్ కి సమాచారం ఇవ్వండి 9959506997.

## మొన్న గురుకులం.. నిన్న జడ్పీహెచ్ఎస్..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃమొన్న గురుకుల వసతి గృహంలో 29 మంది విద్యార్థినులు ఫుడ్ పాయిజన్ అస్వస్థతకు గురి అయి రోజే గడవకముందే నిన్న రాత్రి ఎల్ఎండి కాలనీలోని జడ్పీహెచ్ఎస్ గురుకుల వసతి గృహంలో నలుగురు విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థతకు గురి అయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

కానీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు.. ఎలా జరిగిందని ప్రశ్నించడానికి విద్యార్థుల దగ్గరికి వెళితే వారి దగ్గరికి వెళ్లకుండా పోలీసులు జులం చూపిస్తున్నారు.. ప్రభుత్వానికి పిల్లలపై కపట ప్రేమ చూపిస్తూ అధికారులు వచ్చి హంగామా చేసి వెళ్తున్నారు ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టులు కుమ్మక్కై నాసిరకం కూరగాయలు తెప్పించి పిల్లలకు వండి పెడుతున్నారు.. అవి విషమించి పిల్లలు అస్వస్థతకు గురి కావడం జరుగుతుంది.. ప్రభుత్వ అధికారులు వచ్చినప్పుడు బయట నుంచి తాజా కూరగాయలు తెప్పించి వారి మెప్పు పొందడానికి వండి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్నారు.. వారు వెళ్లాక మళ్లీ ఇదే నాసిరకం కూరగాయలు తెప్పిస్తున్నారు..

# నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః త్వరలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ను నియమించేందుకు తన వంతు సహకారం అందిస్తానని, అదేవిధంగా నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సహకార సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ (కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం) సింగిరాల వెంకటస్వామి ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో పొన్నం ప్రభాకర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా మార్చే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ నియమించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః శాతవాహన జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా గౌరవ పాత్రికేయ మిత్రులకు తెలంగాణ ఉద్యమాభివందనాలు జంగులో జెండాలు మోసినోళ్లు తరగతి గదిలో చదివినోళ్లు పోరులో ఒరవడి మార్చినోళ్ళు ఒక్కరా ఇద్దరా విద్యార్థి వీరులు నాడు తెలంగాణ పోరులో నేలరాలిన ఆతారాలు... ఈ విధంగా కొట్లాడి సాధించినటువంటి తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా పదేళ్ల కాలంలో సుభిక్షంగా ఉన్నటువంటి ఒక తెలంగాణ రాష్ట్రంలో ఈనాడు గురుకులల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనపై మొన్నటికి మొన్న ఆసిఫాబాద్ జిల్లాలో వాంకిడిలో శైలజ అనే అమ్మాయి మృతిచెందగా దాంతోపాటుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 52 మంది విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరం. ఆ సంగతి మరక ముందే కరీంనగర్ జిల్లాలో బాలికల పాఠశాలలో 32 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం దుర్మార్గమని మరి ఎందుకు ఈ ప్రభుత్వము మొద్దు నిద్ర పోతావుంది ఇలా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే రాబోయే రోజులలో మేము మిమ్ములను గద్దెదింపే దిశగా పనిచేస్తామని, అదే విధంగా గత ప్రభుత్వంలో గురుకులాలను నిర్మించి ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ గురుకులాలను ఎస్టాబ్లిస్ చేసి పేద విద్యార్థులు చదువుకునే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఖచ్చితంగా మా మా కొడుకుల బిడ్డలు ఉన్నతంగా ఎదుగుతారని ఆశించిన తరుణమది.



కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎక్కడ చూసినా గురుకులాల్లో ఫుడ్పాయిన్ తోటి చాలామంది ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. కానీ ఈ ప్రభుత్వం ఏం పట్టనట్టుగా వ్యవహరించడం బాధాకరం. ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా సీఎం దగ్గరనే విద్యాశాఖ పెట్టుకొని ఈ తెలంగాణ ప్రజల పైన పేద ప్రజల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడు. మరి ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు. అలాగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కూడా ఇట్టి విషయాలు పట్టించుకోకుండా రాజకీయం చేస్తున్నారు. అదేవిధంగా చాలామంది కూడా ఎమ్మెల్యేలు కావచ్చు మంత్రులు కావచ్చు అందరూ కూడా ఇప్పటికి కూడా పరిస్థితి గురించి తెలుసుకోకుండా, రాజకీయాలలో బిజీబిజీగా గడుపుతున్నారు.

గురుకులాలలో చదువుకోని ఒక ఐఏఎస్ ,ఐపిఎస్ అవుతారు అని కలగన్న విద్యార్థులు తల్లిదండ్రులు ఈరోజు ఫుడ్ పాయిజన్ అయిన కారణంగా వాళ్లు మానసికంగా చాలా ఇబ్బంది గురవుతున్నారు. విద్యార్థుల పైన అరకోర ప్రేమ చూపినట్లయితే మీ యొక్క ప్రభుత్వాన్ని గద్ద దింపడమే లక్ష్యంగా పనిచేస్తామని, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతంమైతే అసలు ఊరుకునేది లేదని రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్ష చేపడతామని,మంత్రులను ఎమ్మెల్యేలను నగరంలో తెలియకుండా అడుగడుగున అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

# ఉద్యోగుల కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః రాబోతున్న ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న అభ్యర్థులు ఉద్యోగుల కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయాలని పడాల రవీందర్ డిమాండ్ చేశారులి ఆయన ఆదివారం కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ గా గెలిస్తే 6 ఏళ్ల లో ఉద్యోగుల కోసం ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు,పథకాలు అమలు చేస్తారో... ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ గురించి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో తమ మేనిఫెస్టో లో తెలిపాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం



కోసం ఎంత కాల వ్యవధి అవసరమో తదితర ప్రధాన వివరాలతో కూడిన ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ప్రకటించిన డిక్లరేషన్ ను ప్రభుత్వాలు ఐదు సంవత్సరాలు నిబద్ధతతో అమలు చేస్తే ప్రధాన సమస్యలపై ఉద్యోగ సంఘాలతో తరచూ , సమావేశాలు, చర్చలు నిర్వహించవలసిన అవసరం ఉండదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం బకాయిలు , సరెండర్ లీవ్స్, అలవెన్సు బకాయిలు ఇలా వరకు చెల్లించాల్సిన అవసరం ఉన్నదని పడాల రవీందర్ ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఎలక్షన్ ఆర్డర్ కాపీలను వ్యక్తిగతంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తక్షణమే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలి..

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః తక్షణమే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. విద్య, వైద్యం విషయంలో కాంగ్రెస్ తీరు కోట్లాది మంది ప్రజలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆరోగ్యశ్రీ', ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు 'నోటితో పొగిడి నొసటితో వెక్కిరించినట్లు ఉందని బహిరంగ లేఖలో దుయ్యబట్టారు. ఒకవైపు 'ఆరోగ్యశ్రీ' పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, ఆరోగ్య సేవలను విస్తరిస్తున్నామని గొప్పగా చెప్పుకున్నారు తప్ప చేసింది శూన్యమన్నారు.కానీ అసలు బిల్లులే చెల్లించకుండా, ఆరోగ్యశ్రీ సేవలే ప్రజలకు అందకుండా చేస్తుండటం ఎంతవరకు సమంజసం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బండి సంజయ్ ప్రశ్నించారు. మీ ఏడాది పాలనా నిర్వాకంవల్ల



రూ.వెయ్యి కోట్లకుపైగా ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. మీ చేతగానితనం, నిర్లక్ష్యం ఫలితంగా ఆరోగ్యశ్రీ సేవలందక పేదలు అల్లాడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని కూడా మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారని మండిపడ్డారు గత బీఆర్ఎస్ తోపాటు మీ ప్రభుత్వ నిర్వాకం వల్ల రూ.7వేల కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయని, దీంతో సామాన్య ప్రజలకు సరైన వైద్యం అందలేకపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు మూతపడే దుస్థితి నెలకొందని వివరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వబోమని కాలేజీ యాజమాన్యాలు తెగేసి చెబుతుంటే ఏం చేస్తున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మీ చేతగానితనం, నిర్లక్ష్యంవల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని పేర్కొన్నారు. సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని టోకెన్లు జారీ చేసి నెలలు గడిచినా చెల్లింపులు చేయకపోవడం దుర్మార్గమన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వన్టైం సెటిల్మెంట్ పద్ధతిలో క్లియర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం సిగ్గు చేటు అని పేర్కొన్నారు. అవేమైనా బ్యాంకు లోన్లా? వడ్డీలతో కలిపి బకాయిలు పెరిగిపోతే వన్ టైం సెటిల్ మెంట్ చేసుకోవడానికి అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఇవ్వాల్సిన సొమ్మును సకాలంలో చెల్లించకపోవడమే కాకుండా... ఓటీఎస్ పేరుతో కోత విధిస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులు ప్రపంచ వేదికపై ప్రసంగించాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ వేదికపై తమ ఉపన్యాసాలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు.


గన్నేరువరం మండలం జంగపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో "టెడ్ ఎడ్ స్టూడెంట్స్ టాక్స్ క్లబ్" ను, విద్యార్థుల అవగాహన కోసం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జంగపల్లి ప్రభుత్వ పాఠశాల టెడ్ ఎడ్ కోచింగ్ కోసం గుర్తింపు పొందిన రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వ పాఠశాల అని చెప్పారు. ఈ గుర్తింపు వెనుక ఎంతోమంది ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి ఉందని తెలిపారు. ఈ శిక్షణ ప్రభుత్వ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి మార్గం చూపుతుందన్నారు. విద్యార్థులంతా టెడ్ ఎడ్ లో పాల్గొనాలని సూచించారు. ఉపాధి, ఉద్యోగ సాధనకు భావవ్యక్తీకరణ చాలా ముఖ్యమని అన్నారు. టెడ్ వేదికపై ప్రభుత్వ విద్యార్థి సత్తా చాటి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. తద్వారా భవిష్యత్తులో జరగబోయే పోటీలకు మరింతమంది ముందుకు వస్తారని సూచించారు. ఆత్మవిశ్వాసంతో, శ్రద్ధతో ఏదైనా సాధ్యమేనని



తెలిపారు. టెడ్ ఎడ్ లో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల్లో ప్రేరణ పెంపొందించే సినిమాలను చూపించాలని, ఆ సినిమాపై విద్యార్థుల అభిప్రాయాన్ని పేపర్ పై రాయించాలని సూచించారు. ఈ సందర్భంగా జంగపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను సూచించే పిపిటిని కలెక్టర్ తిలకించారు. మత్తు పదార్థాలు, స్నేహిత, నషా ముక్త భారత్, కుక్కకాటు–జాగ్రత్తలు, కిచెన్ గార్డెన్, ఫోక్సో చట్టం వంటి వాటిపై విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. రామ్ చరణ్ అనే విద్యార్థి గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు. అనంతరం పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని, పంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సూపర్ చెక్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లోని 9 వ డివిజన్ కోతిరాంపూర్ లో గురువారం రోజు పర్యటించారు. కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశాల ప్రకారం కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సూపర్ చెక్ వెరిఫికేషన్ చేశారు. పోచమ్మ వాడతో పాటు పలు కాలనీల్లో స్వయంగా పర్యటించి... సర్వేయర్లు చేస్తున్న సర్వే ప్రక్రియను



క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. ఆప్ లో నమోదు చేస్తున్న వివరాలకు సంబంధించిన రూఫ్ టైప్, వాల్ టైప్, ఓనర్ షిప్ ఆఫ్ రెసిడెన్సీ, అప్లికెంట్ నివాసం ఉంటున్నాడా లేదా అన్న కొనాల్లో డీసీ పరిశీలించారు. అనంతరం సర్వే వేగవంతం పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డీసీ స్వరూప రాణీ మాట్లాడుతూ... సర్వే అధికారుల వారిగా ఉన్న మీ టార్గెట్ దరఖాస్తులను వేగవంతం గా పూర్తి చేయాలని వారు. సర్వే ఆప్ లో అన్ని వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం వివరాలను నమోదు చేయాలని ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీస్కోవాలని సర్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలి




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ తీసుకువచ్చిన మార్గ దర్శకలను రద్దు చేయాలని ఈరోజు మెయిన్ గేట్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకు వస్తున్న మార్గదర్శకాలను రద్దు చేయాలని వారు అన్నారు. విసి నియమకల్లో ఇండస్ట్రియల్ సెక్టర్ వాళ్ళను తీసుకరావడాన్ని ఎస్ఎఫ్ఐ పూర్తిగా వ్యతిరేకిస్తుంది అని విద్యాలయాల్లో విద్య రంగానికి సంబంధించిన ప్రొఫెసర్లు ఉండాలి కానీ సంబంధంలేని వారిని పెడితే అది ఏ విధంగా న్యాయం జరుగుతుంది అని దీనికి కేంద్ర విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పాలి అని ఆయన అన్నారు.ఎవరు చేయవలసిన పని వారు చేయాలి కానీ సంబంధం లేని వారు పనిచేస్తే విద్యారంగం పూర్తిగా చిక్కుల్లో పడే అవకాశం ఉంటుందని వారు తెలియజేశారు.

## మాదిగ కళాకారుల యాత్ర

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః ఓవేల గొంతులు లక్ష డప్పుల మాదిగల గుండెచప్పుడు ఫిబ్రవరి 7న జరుగు ప్రదర్శనను విజయవంతం చేయడానికికై కరీంనగర్ ఉమ్మడి జిల్లా కళాకారుల రథయాత్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో మాదిగ కళాకారుల యాత్ర కు ముఖ్యఅతిథిగా రామంచ భరత్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయమైందని గౌరవ రాజ్యాంగ ధర్మాసనం సుప్రీంకోర్టు ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వాలు వారి జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ అమలు చేయాల్సిందిగా తీర్పు ఇచ్చినప్పుడు కొంతమంది మాలలు కుహనా మాలలు ఇట్టి తీర్పును కొద్దిమంది మంది సంపన్న మాలలుకరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మహారాజ్ బాబా సాయిబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని వేలాదిమంది డప్పు కళాకారుల మధ్యలో మరియు ప్రజాసంఘాల మధ్యలో న్యాయమైన లక్షడప్పుల సమీకరణ ర్యాలీని అంబేద్కర్ నుండి పాదయాత్రగా కళాకారులు భారీ ఎత్తున తరలివచ్చారు బాబు జగ్జీవన్ రామ్కు పూలమాల మరియు కళాకారులంద కలిసి ఉమ్మడి కరీంనగర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః యువకాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో గురువారం "యంగ్ ఇండియా కె బోల్" కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి యువకాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్యం శంకర్ గారు మాట్లాడుతూ, యువతదేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. "యంగ్ ఇండియా కె బోల్" కార్యక్రమం ద్వారా యువతకు వివిధ జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ఒక వేదికను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## పెన్షనర్ సంఘ భవనంలో సౌకర్యాలు కల్పించాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం రోజు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులైన పెన్షనర్లు నగర మేయర్ యాదగిరి సునీల్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గల తెలంగాణ పెన్షనర్ అసోసియేషన్ భవనంలో సౌకర్యాలు కల్పించాలని మేయర్ యాదగిరి సునీల్ రావుకు వినతి పత్రం అందజేశారు. పెన్షనర్ అసోసియేషన్ భవనంలో న్యూస్ పేపర్స్, బుక్స్ తో పాటు ఇతర చిన్న చిన్న సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మేయర్ యాదగిరి సునీల్ రావును సానుకూలంగా స్పందించి కావల్సిన సౌకర్యాలను త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్ అసోసియేషన్ అద్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి, నారాయణ గౌడ్, ట్రెజర్ నాగుల రాజ రాం, కార్యదర్శి ఎలదాసరి లింగయ్య, పాల్గొన్నారు.

## శిశుగృహ నుండి శిశువు దత్తత

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న నాలుగు నెలల మగ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా సిద్దిపేటకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలోని స్థానిక తెలంగాణ అల్ప సంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాలలో గురువారం 194 వ ముస్లిం తొలి మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతిని పురస్కరించుకుని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలోని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ హసీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ నాయకురాల్లు ఐలా ప్రసన్న, ఊరడి లత జ్యోతిరెడ్డి, శిల్పా సరిత, సఫీయా తిరుపతమ్మ వాణి భాగ్య రాచపల్లి ప్రసాద్, శివ ప్రసాద్, పొత్తూరి రమేష్ పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో శుభ్రత, నాణ్యత పాటించాలి




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో శుభ్రత పాటించాలని, నాణ్యమైన సరుకులు వినియోగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్ నిర్వహణపై వసతి గృహాల ప్రత్యేక అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, వార్డెన్లకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరుకుల సరఫరాదారు నుండి ఏ రోజుకు కావలసిన సరుకులను ఆ రోజు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నిలువ ఉండేలా ఎక్కువ సరుకులను సరఫరా చేస్తే నిబంధనల ప్రకారం చర్య తీసుకుంటామన్నారు. వంట పాత్రలను, వంట గదిని శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆర్వో వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. డైనింగ్ టేబుల్ శుభ్రంగా ఉండాలని, తాగునీటిని మిషన్ భగీరథ విభాగం వారితో పరీక్ష చేయించాలని ఆదేశించారు. అవసరానికి మించి కూరగాయలు పాలు వంటివి తీసుకోరాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని నిలువ చేయరాదని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కామన్ డైట్ మెనూలో పేర్కొన్న విధంగానే అల్పాహారం, భోజనం అందజేయాలన్నారు. మెనూ అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వసతి గృహాలను ప్రత్యేక అధికారులు నిత్యం క్షేత్రస్థాయి సందర్శన చేయాలన్నారు. ఎంఈఓ లు కూడా హాస్టల్లో భోజనాల తయారు తీరును పరిశీలించాలన్నారు. నూతన కామన్ మెనూ అమలు కోసం ఇంకా ఏమైనా వంట పాత్రలు వంటివి కావాలంటే అందిస్తామని తెలిపారు. హాస్టల్లో ఏవైనా మరమ్మత్తులు ఉంటే పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ చంద్రకర్ హంతకులను ఉరితీయాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: చత్తీగడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా బీజాపూర్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవీకంగా హత్య చేసిన హంతకులను వెంటనే ఉరితీయాలని కరీంనగర్ టియుడబ్ల్యూజేయు జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గురువారం సాయంత్రం నగరంలోని గీత భవన్ చౌరస్తా తెలంగాణ చౌక్ లో జర్నలిస్టులు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూ లు నిజాలను నిర్భయంగా రాస్తే విలేకరులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. జర్నలిస్టు రక్షణ కోసం కఠినమైన చట్టాలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తమ సమాజ నిర్మాణం కోసం



అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులపై కక్షపూరిత వ్యవహారం సరైన విధానం కాదని అన్నారు. 120 కోట్ల అవినీతిని బయటపెట్టినందుకే హత్య చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా ఎక్కడ జరిగిన జర్నలిస్టులు సంఘటితంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఏ శైలేందర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి పూలు సంపత్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి యు రవీందర్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు జె మారుతి స్వామి రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు నర్సింగ్గోజు మహేంద్ర చారి స్పోర్ట్స్ అండ్ కల్చర్ కమిటీ కన్వీనర్ వి సదానందం కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, ఎండి రఫీ, రేండ్ల నరసింగం, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పూదరి వెంకటేష్, ఎండి అలీముద్దీన్, వేణుగోపాలరావు, ప్రవీణ్ కుమార్, సతీష్, యాకయ్య, సలీం, అజీమ్, శేఖర్, అనిల్, సుధీర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# "ఆరోగ్య మహిళ" క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట గ్రామ పంచాయితీ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు జరగాలని, ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఈ ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా గ్రామాల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళా పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి అవసరాన్ని బట్టి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు.